రాజ్యాంగ హక్కులను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-ముండ్లమూరు : భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను అర్హత గల ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఎంఈఓ చంద్రమోహన్ అన్నారు. స్థానిక ఆదర్శ పాఠశాలలో బుధవారం ఆధ్వర్యంలో ముండ్లమూరు మండల కమిటీ మొబిలైజర్ గోపనబోయిన వెంకటరావు ఆధ్వర్యంలో రాజ్యాంగ ఆవశ్యకతపై నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ భారత రాజ్యాంగ ఆదేశాను సూత్రాల ప్రకారం ప్రాథమిక హక్కుల ద్వారా అందరికీ కుల మత లింగ వివక్షత లేకుండా సమానత్వం కల్పించడం జరుగుతుందన్నారు. ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ కే పూర్ణచంద్రరావు మాట్లాడుతూ ఆర్టికల్ 46 ప్రకారం విద్యారంగంలోని ఆసక్తిని ప్రోత్సహించేందుకు ప్రత్యేక శ్రద్ధ చొరవ చూపడం వారు ఎదుర్కొంటున్న సామాజిక అసమానతనలను ఇతర వివక్షల నుండి రక్షించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
ప్రకాశం, బాపట్ల జిల్లాలు

దెబ్బతిన్న పంట పొలాల పరిశీలన

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : మండలంలోని వినోదరాయుని పాలెం గ్రామంలో దెబ్బతిన్న పంట పొలాలను వ్యవసాయ అధికారులు సర్పంచ్ కలిసి బుధవారం పరిశీలించారు. ఏవో వెంకటరావు మాట్లాడుతూ మాండస్ తుపాను ప్రభావంతో ఇటీవల సాగుచేసిన సెనగ ధనియాలు పంటలు దెబ్బతిన్న అన్నారు. దెబ్బతిన్న పంటలు వివరాలను నమోదు చేస్తున్నట్లు తెలిపారు. సర్పంచ్ ఘట్టమనేని అశోక్ మాట్లాడుతూ తక్షణమే రైతులకు ప్రభుత్వం నుంచి వచ్చే రాయితీ సెనగలు ధనియాలు ఇవ్వాలని కోరారు. అదేవిధంగా పంట నష్టపోయిన రైతులు వివరాలు పారదర్శకంగా నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాట్రగడ్డ నారయ్య, వున్నం సుబ్బాయ్య, వేణుగోపాల్, పత్తిపాటి కొటేశ్వరరావు, పురం అంజనేయులు, దొడ్డ శేషయ్య, తదితరులు పాల్గొన్నారు.

శంకర్ కంటి వైద్య పరీక్షలు

విశాలాంధ్ర-కొరిశపాడు : మండలంలోని రావినూతల పరిసర ప్రాంత గ్రామ ప్రజలు దాదాపుగా 250 మంది పరీక్షలు చేయించుకోక 100 మందిని ఎంపిక చేసి ప్రత్యేక వాహనం ద్వారా కంటి వైద్య శస్త్ర చికిత్సలకు పంపించడం జరిగింది. హెల్త్ ఎడ్యుకేటర్ కెవి రాజు, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్ ఈ స్వాతి, పి రోజా ఆరోగ్య సిబ్బంది కృష్ణవేణి ఆశా వర్కర్స్ బొట్టు పార్వతి, కొండ్రు సుజాత మరియు శంకర్ కంటి ఆసుపత్రి టెక్నీషియన్స్ షుగరు బిపి మూత్ర మరియు కంటి పరీక్షలు చేయడం జరిగింది.

ప్రభుత్వం రైతులను నష్టపోనివ్వదు

విశాలాంధ్ర-వెలిగండ్ల : ప్రభుత్వం రైతులను నష్టపోయే విధంగా చేయదని జెడ్పిటిసి సంఘం జిల్లా అధ్యక్షులు వెలిగండ్ల జడ్పిటిసి గుంటక తిరుపతిరెడ్డి అన్నారు.

బుధవారం ఆయన మాట్లాడుతూ మాండూస్ తుఫాన్ ప్రభావంతో రైతులు కంది, శనగ, మినుము, బొబ్బర్లు పంటలు దెబ్బతిన్నారని అధికారులు ఖచ్చితమైన అంచనా వేసి రైతులకు ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం నుంచి నష్టపరిహారం అందించే విధంగా చర్యలు చేపట్టాలని రైతులకు నష్టం రాకుండా చూసేందుకు అధికారులు అంచనాలను అక్కడగా వేసి ప్రభుత్వానికి ప్రభుత్వానికి, నష్టపరిహారం అంచనాలను పైస్థాయికి తీసుకువెళ్లేందుకు కృషి చేస్తామని, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అన్నదాతకు ఇబ్బందులు ఎదుర్కో వాల్సిన పరిస్థితి రాకుండా చూస్తారని అన్నారు, రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులను గమనించి ప్రభుత్వం ముందుగానే తగు చర్యలు తీసుకోబట్టి కొంతవరకు నష్టాన్ని అరికట్టగలిగిందని ఆయన అన్నారు.

450 బస్తాలు రేషన్ బియ్యం పట్టివేత

విశాలాంధ్ర-పామూరు : మండల కేంద్రమైన పామూరు పంచాయతీ పరిధిలో గల జాతీయ రహదారి 565పై వెళ్తున్న రేషన్ బియ్యం లారీని పోలీసులు బుధవారం పట్టు కున్నారు. ముందస్తు సమాచారం మేరకు సీఐ కే శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఎస్సై కే సురేష్‌బాబు, పోలీసులు జాతీయ రహదారిపై కాపు కాచి 450 బస్తాలతో వెళ్తున్న రేషన్ బియ్యం లారీ పై దాడి చేసి పట్టుకున్నారు. రేషన్ బియ్యమును కొమరోలు మండలం నుండి నెల్లూరు జిల్లాకు తరలిస్తున్నట్లు ఎస్ఐ కే సురేష్ బాబు తెలిపారు. లారీని స్వాధీనం చేసుకొని విచారణ జరుపుతున్నట్లు ఎస్సై సురేష్ బాబు తెలిపారు.

శబరిమలకు తరలిన అయ్యప్ప స్వాములు

విశాలాంధ్ర-పొన్నలూరు : మండలం కె.అగ్రహారం శివాలయము నందు అయ్యప్ప స్వాములు ఇరుముడి కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించారు. 41 రోజులు నియమ నియమ నిబంధనలతో మాల ధరించి దీక్ష చేసి ప్రత్యేక పూజలతో బుధవారం ఇరుముడులు కట్టుకొని శబరిమలకు బయలు దేరారు. వీరిని భక్తులు గ్రామస్తులు ఊరేగింపుతో సాగనంపారు.

దేవిరెడ్డి శ్రీనివాసులురెడ్డి మృతికి మాగుంట సంతాపం

విశాలాంధ్ర-ఒంగోలు : ఒంగోలు పట్టణంలో సుదీర్ఘకాలం పనిచేసిన ప్రముఖ న్యాయవాది దేవిరెడ్డి శ్రీనివాసులురెడ్డి ఆకస్మిక మృతికి ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులరెడ్డి తన ప్రగాఢ సంతాపం తెలియజేశారు. పబ్లిక్ ప్రాసిక్యూటరుగాను, ఆర్టీసిలో, భీమ సంస్థలలో పొగాకు బోర్డులో స్టాండింగ్ కౌన్సెల్‌గా పని చేసినారు. ఆయన కార్య దీక్షతకు, నిరాడంబరతకు సేవా దృక్ప దానికి, మంచితనానికి ఆయన నిలువెత్తు దర్పణ మని ఎంపి తెలిపారు. దేవిరెడ్డి ఆత్మకు శాంతి కలగాలని సంతాపాన్ని తెలియ జేస్తూ వారి కుటుంబానికి ప్రఘాఢ సానుభూతి తెలియజేశారు.

తుపాను బాధితులను ప్రభుత్వం ఆదుకుంటుంది

కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : మాండూస్ తుపాను వల్ల నష్టపోయిన వారిని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ పునరుద్ఘాటించారు. ఇటీవల వర్షాల వల్ల సి.ఎస్.పురం, పామూరు మండలాలలో ఇళ్లు కూలిపోయిన బాధితులకు ప్రభుత్వం తరపున నష్ట పరిహార చెక్కులను బుధవారం తన క్యాంపు కార్యాలయంలో అందించారు. సి.ఎస్.పురం మండలం కోవిలంపాడు గ్రామానికి చెందిన అంగిరేకుల ప్రమీల ఇల్లు, పామూరు మండలం పడమర కట్టక్రిందపల్లి గ్రామానికి చెందిన ఆంద్ర రాజమ్మ ఇల్లు వర్షాల వల్ల కూలిపోయాయి. వీటికి సంబంధించి స్థానిక రెవెన్యూ అధికారుల నుంచి కలెక్టరేటు నివేదికలు వచ్చాయి. వీటిని పరిశీలించిన కలెక్టర్ ప్రభుత్వ నిబంధనల మేరకు ఒక్కో కుటుంబానికి రూ.95,100లు చొప్పున బ్యాంకు చెక్కులు అందించారు. బాధితులతో ఆయన ప్రత్యేకంగా మాట్లాడి వారి కుటుంబ నేపథ్యాన్ని తెలుసుకున్నారు. ప్రభుత్వం తరపున "పేదలందరికీ ఇళ్లు". పథకంలో భాగంగా పక్కా ఇళ్లు మంజూరు చేసి మరో రూ.1.80 లక్షలు ఆర్థిక సహాయం అందిస్తామని, ఇళ్లు నిర్మించుకోవాలని వారికి సూచించారు. అనంతరం ఛార్జీలు, ఇతర ఖర్చుల కోసం తన సొంత డబ్బులు ఇచ్చి వారిని పంపించారు.

సమగ్ర అభివృద్ధే ధ్యేయంగా పనిచేయాలి

మండల సమగ్ర అభివృద్ధే ధ్యేయంగా ప్రణాళిక రూపకల్పనపై దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ సూచించారు. ప్రజా ప్రణాళికా ఉద్యమంలో భాగంగా 2023-24 ఆర్థిక సంవత్సరానికి గ్రాము, బ్లాక్, జిల్లా స్థాయి పంచాయతీరాజ్ సంస్థల ప్రణాళికల తయారీ కార్యక్రమంపై ఎం.పి.పి.లు, జడ్పీ.టి.సిలకు, ఎం.పి.డి.ఓ.లకు బుధవారం స్థానిక పాత జడ్పీ సమావేశ మందిరంలో నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్పర్సన్ శ్రీమతి బూచేపల్లి వెంకాయమ్మతో కలిసి ఆయన పాల్గొన్నారు. బూచేపల్లి వెంకాయమ్మ మాట్లాడుతూ సచివాలయాల వ్యవస్థ ప్రవేశ పెట్టడం ద్వారా ముఖ్యమంత్రి అధికార యంత్రాంగాన్ని గ్రామ స్థాయిలో ప్రజలకు చేరువచేశారన్నారు. ప్రజా ప్రతినిధులు చురుకైన పాత్ర పోషించాలని ఆమె కోరారు. ఈ సమావేశంలో జడ్పీ సి.ఈ.ఓ. జాలిరెడ్డి, డి.పి.ఓ. నారాయణరెడ్డి, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

'మాండస్' బాధిత రైతాంగాన్ని ఆదుకోండి

కలెక్టర్‌కు దామచర్ల వినతి

విశాలాంధ్ర-ఒంగోలు : మాండూస్ తుఫాన్‌తో పంటలు నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు కలెక్టర్‌ను కోరారు. కలెక్టరేట్‌లో కలెక్టర్ దామచర్ల పంటలు నష్టపోయిన రైతాంగానికి నష్టపరిహారం ఇవ్వాలని కోరుతూ వినతి పత్రం బుధవారం ఇచ్చారు. ఈసందర్భంగా దామచర్ల మాట్లాడుతూ ఒంగోలు నియోజక వర్గంలోని పలు గ్రామాలలో మాండూస్ తుఫాన్ కారణంగా పంటలు నష్టపోయిన రైతాంగాన్ని కలవటం జరిగిందన్నారు. వారి నుండి పలు వివరాలు అడిగి తెలుసుకున్నామన్నారు. పంటలు నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకొనేందుకు వెంటనే చర్యలు చేపట్టాలని కలెక్టర్‌ను కోరారు. పొగాకు బ్యారన్‌కు రూ.50 వేలు వంతున పరిహారం ఇవ్వాలని కోరారు. అలాగే బ్యాంకుల ద్వారా పొగాకుకు ఎకరాకు రూ.లక్షల వంతున రుణాలు ఇప్పించాలన్నారు. శనగ పంట నష్టపోయిన వారికి ఎకరాలకు రూ.10వేలు వంతున పరిహారం ఇవ్వటంతో పాటుగా సబ్సిడీ విత్తనాలు ఇప్పించాలని కోరారు. వరికి ఎకరాకు రూ.20వేలు వంతున పరిహారం ఇప్పించాలని కోరారు. చేపల వేటకు వెళ్లని మత్స్యకారులకు వెంటనే నిత్యావసర వస్తువులు ఉచితంగా పంపిణీ చేయాలన్నారు. వర్షాలతో దెబ్బతిన్న రోడ్లకు వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కామేపల్లి శ్రీనివాసరావు, కొటారి నాగేశ్వరరావు, పెళ్లూరి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

రీ సర్వే కోసం రికార్డులు సిద్ధం చేయాలి

విశాలాంధ్ర-ముండ్లమూరు : మండలంలోని భూముల రీ సర్వేకు అన్ని రకాల రికార్డులు సిద్ధం చేయాలని ఒంగోలు ఆర్డీవో వి విశ్వేశ్వరరావు అన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సచివాలయ సిబ్బందితో బుధవారం సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో రికార్డులు స్వచ్ఛీకరణకు సర్వే కొరకు రికార్డులు సిద్ధంగా ఉండాలన్నారు. గ్రామాల్లో రైతుల నుంచి పూర్తి సమాచారం సేకరించి అందుబాటులో ఉండాలన్నారు. 22ఏ ప్రకారం ఎలాంటి అవకతవకలు లేకుండా రీ సర్వే చేస్తామన్నారు. డీకే పట్టా భూముల వివరాలు ప్రస్తుతం ఉన్న భూముల వివరాలు తేడాలు ఉన్నట్లయితే వాటిని గుర్తించి పరిశీలించాలన్నారు. ఇందుకోసం వీఆర్వో, విలేజ్ సర్వేయర్, వీఏఏ, ఇంజనీరింగ్ అసిస్టెంట్, డిజిటల్ అసిస్టెంట్లు రీ సర్వే కొరకు గ్రామ కోర్ కమిటీ పరిశీలించి సంబంధిత కార్యాలయానికి నివేదికలు అందజేయాలన్నారు. తహసీల్దార్ ఉషారాణి, డిప్యూటీ తహసీల్దార్లు జి.పుల్లారెడ్డి, టి.రవికాంత్, వ్యవసాయ అధికారిని ఎన్ మేరమ్మ, సీనియర్ అసిస్టెంట్ శేషగిరిరావు, వీఆర్వోలు పాల్గొన్నారు.

ఏఐటీయూసీ జాతీయ మహాసభలను జయప్రదం చేయండి

జిల్లా అధ్యక్షుడు పీవీఆర్ చౌదరి

విశాలాంధ్ర-ఒంగోలు : ఈ నెల 16వ తేదీ నుండి 20 తేది వరకు కేరళ రాష్ట్రంలోని అలప్పిలో జరుగు 43వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు పివిఆర్ చౌదరి పిలుపునిచ్చారు. స్థానిక ఒంగోలు ముఠావర్కర్ యూనియన్ కార్యాలయంలో మహా సభల కరపత్రాన్ని బుధవారం ఆవిష్కరించారు. పివిఆర్ చౌదరి మాట్లాడుతూ ప్రధానిగా మోడీ అధికార పగ్గాలు చేపట్టిన తర్వాత దేశంలో కార్మిక వర్గాన్ని బానిసలుగా మార్చే దిశగా పాలన సాగుతుందన్నారు. కార్మికులు పోరాడి సాధించు కున్న హక్కులను, చట్టాలను హరించి వేస్తున్నా రన్నారు. 29 కార్మిక చట్టాలను 4 లేబర్ కోడ్‌లుగా మార్చాలన్నారు. స్పెషలాజి కుటుంబాలకు జీవనోపాధి చూపుతున్న పబ్లిక్ సెక్టార్ రంగాన్ని ప్రైవేటు సెక్టార్లకు అప్పనంగా అప్పగిస్తు న్నారన్నారు. కార్పొరేట్ శక్తులను కార్మిక శక్తిని దోచిపెట్టడమే లక్ష్యంగా మోడీ ప్రభుత్వం పాలన సాగిస్తుందని ధ్వజమెత్తాడు. చివరకు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో కార్మికులకు పొందు పరిచిన సమ్మె హక్కు, పిఎఫ్ హక్కు పని గంటలు వంటి అనేక హక్కులు రద్దు చేయబడ్డాయన్నారు. బ్యాంకులు, ఆయిల్ కంపెనీలు, రైల్వే వంటి పలు ప్రభుత్వ రంగాలను ప్రైవేటీకరణ దిశగా అడుగులు వేయడంతో అందులో పని చేసే లక్షలాది కార్మికుల కుటుంబాల జీవితాలు ప్రశ్నార్థకంగా మారా యన్నారు. అందుకే వీటిని కార్మిక కోడ్స్ అనేకన్నా కార్పొరేట్ కోడ్స్ అనటమే సబబు అన్నారు. కేరళ రాష్ట్రంలోని అలిపిలో జరిగే ఏఐటీయూసీ జాతీయ మహాసభలలో దేశవ్యాప్తంగా కార్మికుల ఎదుర్కొం టున్న పలు సమస్యలను చర్చించేందుకు వేదికగా మారనున్నదన్నారు. రానున్న కాలంలో కార్మికుల సమస్యల పరిష్కారానికి జరగబోవు పోరాటాలకు కార్యాచరణ వేదిక కానున్నదన్నారు. 20వ తేదీన భారీ కార్మిక మహా ర్యాలీ జరగనున్నదని అనంతరం బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ బహిరంగ సభలో కేంద్ర కార్మిక సంఘాలన్నీ సంఘీభావం తెలపనున్నట్లు వివరించారు. కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న ప్రధాని నరేంద్ర మోడీని గద్దె దించేందుకు రాజకీయ నినాదం తీసుకోనున్నట్లు పేర్కొన్నారు. 20 తేదీన జరిగే భారీ కార్మిక ర్యాలీ, బహిరంగ సభలలో లక్షలాది మంది కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఏఐటియుసి జిల్లా నాయకులు ఎస్‌డి సర్దార్, ముఠా వర్కర్స్ యూనియన్ ఉపాధ్యక్షులు వి.వెంకట్రావు, బొడ్డ పాటి సుబ్బారావు, భవన నిర్మాణ కార్మిక సంఘం సిద్దయ్య పాల్గొన్నారు.

క్రీస్తు పుట్టుక లోక రక్షణకోసమే

రెవరెండ్ విజయభాస్కరరావు

విశాలాంధ్ర-తర్లుపాడు : క్రీస్తు పుట్టుక లోక రక్షణ కొరకేనని దైవజనులు అల్ఫా గ్లోబల్ మినిస్ట్రీస్ వ్యవస్థాపక అధ్యక్షులు రెవరెండ్ డాక్టర్ యన్ విజయ భాస్కర్ రావు అన్నారు. తర్లుపాడు మండలంలోని గొల్లపల్లి గ్రామంలో బుధవారం జరిగిన ఒక కార్యక్రమములో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని దైవ సందేశమిచ్చారు. ఆయన మాట్లాడుతూ క్రిస్మస్ అంటేనే ఆనందమని, ఆ ఆనందానికి కారణం యేసుక్రీస్తునని, ఈ లోకములో మనలాగా సాదాసీదాగా జన్మించడ మేనన్నారు. యేసుక్రీస్తు పుట్టుక ఈ లోక రక్షణ కొరకేనని పాపులైన మానవులను రక్షించదానికి ఆయన ఈ లోకానికి వచ్చాడని పాపుల కొరకు తన ప్రాణాన్ని ఇచ్చాడన్నారు. అనంతరం 36 మంది పేద మహిళలకు, విధవలకు ఆయన చీరలు పంపిణీ చేశారు. సంఘ పెద్ద వేశపోగు జాన్ మాట్లాడుతూ గొల్లపల్లి గ్రామములోని పేద మహిళలను, విధవరాండ్రను గుర్తించి క్రిస్మస్ సందర్భంగా వారికి చీరలు పంపిణీ చేసినందుకు విజయ భాస్కర్ రావుకు ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ మేడిపల్లి రామయ్య, పౌలు రాజు, ఇస్మాయిలు, యోసేపులతోపాటు అల్ఫాగ్లోబల్ మినిస్ట్రీస్ జాయింట్ సెక్రెటరీ పాస్టర్ బొంత రామయ్య, ప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రైవేటు కార్యక్రమంలో పాల్గొన్న చైతన్య

విశాలాంధ్ర-బల్లికురవ : మండలంలోని కోటవారిపాలెం గ్రామంలో బుధవారం రామాలయంలో గ్రామానికి చెందిన కోటి అయ్యప్ప స్వామి ఇరుముడి మహోత్సవ కార్యక్రమానికి శాప్ నెట్ చైర్మన్ అద్దంకి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బాచిన కృష్ణ చైతన్య పాల్గొన్నారు. ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంతమాగులూరు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ చింతల.పేరయ్య, జడ్పిటిసి అంజలి శ్రీనివాస్, షేక్ శ్రీనువలి, దివ్య, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

గ్రానైట్ ఫ్యాక్టరీలో ప్రమాదం

కార్మికుడు మృతి

విశాలాంధ్ర-మద్దిపాడు : గ్రానైట్ స్లాబ్ విరిగి మీద పడటంతో కార్మికుడు మృతి చెందిన ఘటన మండలంలో చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై టి శ్రీరామ్ తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని గుళ్ళపల్లి పారిశ్రామిక వాడలో చింతల ఎక్స్పోర్ట్స్ గ్రానైట్స్ నందు ఉదయమునే కార్మికులు తమ విధులలో నిమగ్నమయ్యారు. మధ్యప్రదేశ్ రాష్ట్రం, మడ జిల్లా, మండలం, నూరి గ్రామానికి చెందిన రవికుమార్ యాదవ్(22) దినసరిలో భాగంగా చింతల ఎక్స్పోర్ట్స్ గ్రానైట్స్ కంపెనీ నందు తన విధుల్లో ట్రైలర్‌పై రాళ్ళను తరలిస్తుండగా రెండు గ్రానైట్ స్లాబ్ రాళ్లు విరిగి మృతుడి రెండు రాళ్ల మధ్య ఇరుక్కొని ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో మృతుడు తల వెనుక భాగము, శరీర వీపు భాగము, కుడిచేత వెళ్లకు గాయలు కావడంతో అధిక రక్తస్రావం అయింది. ఇది గమనించిన తోటి కార్మికులు, యాజమాన్యానికి సమాచారం అందించడంతో యాజమాన్య సహకారంతో ఒంగోలు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లే క్రమంలో మార్గం మధ్యలోనే మృతి చెందినట్లు మృతుడి బావ అయిన అమర్ సింగ్ యాదవ్ ఫిర్యాదు మేరకు స్థానిక ఎస్సై టి శ్రీరామ్ ఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

వాసవి క్లబ్ ఉపాధ్యక్షుడు పాండురంగారావు మృతి

విశాలాంధ్ర-సంతనూతలపాడు : సంతనూతలపాడు వాసవి క్లబ్ ఉపాధ్యక్షులు వేమా పాండురంగారావు (56) బుధవారం గుండె పోటుతో హైదరాబాద్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ మృతి చెందారు. సంతనూతలపాడులో పాండు రంగారావు అంత్యక్రియలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ జిల్లా ప్రతినిధులు వివిఎన్ ప్రసాద్‌రావు, జివిఎల్ ప్రసాదరావు మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు జి.శరత్‌బాబు, ఏఎంసి వైస్ చైర్మన్ జి పాండురంగారావు, మాజీ వైస్ చైర్మన్ ఎస్‌వి సుబ్బారావు, ఆర్యవైశ్య కళ్యాణ మండపం అధ్యక్షులు వేమా మల్లేశ్వరరావు, కోశాధికారి వేమా చిన్న వెంకట కృష్ణారావు, సెక్రటరీ పి.ఆంజనేయులు, ఆర్యవైశ్య నాయకులు చక్కా సుబ్బరాయుడు, వేమా అంకంశెట్టి, వేమా సుబ్బారావు, వేమా రామారావు, వేమా శ్రీనివాసరావు, ఎస్ వెంకన్న, సీనియర్ జర్నలిస్టు శిఖాకొల్లి శ్రీనివాసరావు తదితరులు పాండు రంగారావు మృతదేహానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. పలువురు తమ ప్రగాఢ సానుభూతిని వారి కుటుంబ సభ్యులకు తమ సంతాపాన్ని తెలియపరిచారు.

రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : వాహనదారులు తప్పనిసరిగా రోడ్డు భద్రత నియమాలు పాటించడం ద్వారా సుఖమయ ప్రయాణం చేయవచ్చని హనుమంతునిపాడు ఎస్సై జి కృష్ణపావని అన్నారు. మండల పరిధిలోని హాజీపురం అడ్డరోడ్డు వద్ద డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహించారు. ఎస్సై మాట్లాడుతూ మోటర్ వాహనదారులంతా తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. అలానే అధిక వేగం ప్రమాదకరమని వేగంగా వాహనాలను ఓవర్ టాక్ చేసే సమయంలో అధికంగా ప్రమాదం జరుగుతున్నాయన్నారు. అలానే మీ కుటుంబ సభ్యులు మీకోసం ఎదురు చూస్తున్నారని ఈ నిర్లక్ష్యంతో ప్రమాదాలకు గురై వారికి తీరని వేదన మిగిల్చకండి అని అన్నారు. అలానే మద్యం తాగి వాహనాలు నడపడం ప్రమాదకరమని అట్టి వారిపై కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఒకరి మీద డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు నమోదు చేశారు.

ఆరామక్షేత్రం కూల్చివేతపై సమగ్ర విచారణ చేయాలి

కలెక్టర్‌ను కోరిన ప్రజాసంఘాల నేతలు

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : పొదిలి నగరపంచాయితీ పరిధిలో ఎలాంటి నోటీసు, ఆస్తుల పరిరక్షణకు అవకాశం ఇవ్వకుండా విశ్వబ్రాహ్మణులు స్మశాన ఆరామ క్షేత్రాల నిర్మాణాలను అక్రమంగా కూల్చివేసిన పొదిలి తహశీల్దార్, పొదిలి నగరపంచాయితీ కమీషనర్ చర్యలపై ఆర్డీవో స్థాయి అధికారితో విచారణ జరిపించి బాధ్యులైన వారిపై క్రమశిక్షణా చర్యలు తోపాటు, నష్టాన్ని వారి నుండు రాబట్టాలని ఓబీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జి. వీరభద్రాచారి కలెక్టర్ దినేష్ కుమార్‌ను కోరారు. బుధవారం కలెక్టర్‌ని కలసి మెమొరాండం సమర్పించారు. ఒకవ్యక్తి కోర్టులో పిర్యాదు చేయగా, విచారణకు సీసీఎల్ఏ వారికి అప్పగించారని, సీసీఎల్ఏ తుది ఆదేశాలు మేరకు మేము తొలగిస్తున్నా మని తహశీల్దార్, కమీషనర్ నోటీసులు ఇవ్వకుండా తొలగించిన తీరు సహజ న్యాయ సూత్రానికి, మానవ హక్కులు కు జరిగిన ఉల్లంఘునగా భావించి తగు విచారణ చేసి వారిపై క్రమశిక్షణా చర్యలు తోపాటు భాదితులకు నష్టపరిహారం ఇవ్వాలని కలెక్టర్‌ని కోరినట్లు వీరభద్రాచారి తెలిపారు.

పర్యావరణ అనుమతులు కోరుతూ ప్రజాభిప్రాయ సేకరణ



విశాలాంధ్ర-బల్లికురవ : స్థానిక ఈర్లకొండ వద్ద సర్వే నెంబర్ 103/పిలో కృష్ణ సాయి గ్రానైట్ సామర్థ్యం పెంపుపై బుధవారం పర్యావరణ అనుమతులు కోరుతూ ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా సంయుక్త కలెక్టర్ శ్రీనివాసులు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ స్థానిక గ్రానైట్ క్వారీల నూతన అనుమతులు కోరే సమయంలో బఫర్ జోన్ పరిధిలోని గ్రామాల ప్రజలు క్వారీల వల్ల వెలువడుతున్న కాలుష్యం కారణంగా తాము ఎదుర్కొంటున్న సమస్యలు ఏవైనా ఉంటే తెలియజేయాలన్నారు. క్వారీల యాజమాన్యాలు ప్రభుత్వం నిర్దేశించిన విధంగా తమ పరిధిలో కాలుష్య నివారణ కోసం మొక్కలను పెంచడంతోపాటు, రహదారుల పరిరక్షణ పట్ల కూడా తమ బాధ్యతను గుర్తెరగాలన్నారు. పర్యావరణ శాఖ ఈఈ నాగిరెడ్డి మాట్లాడుతూ కృష్ణసాయి గ్రానైట్ సామర్థ్యం గతంలో 4,530 క్యూబిక్ మీటర్లు ఉండేదని, ఇప్పుడు 25,235 క్యూబిక్‌మీటర్లకు సామర్థ్యాన్ని పెంచటం జరుగుతుందన్నారు. సమీప గ్రామాల ప్రజలు తాము ఏమైనా సమస్యలు ఎదుర్కొంటుంటే తమ దృష్టికి తీసుకు రావాలన్నారు. బల్లికురవ సర్పంచ్ పందిరి. అంజిబాబు, నక్కబొక్కలపాడు సర్పంచ్ దూళిపాళ్ల బుల్లిరామయ్య, మల్లాయపాలెం సర్పంచ్ జూపల్లి. రాఘవరావు, కొణిదెన సర్పంచ్ తన్నీరు. లేపాక్షి విష్ణు, చెన్నుపల్లి సర్పంచ్ ఏల్చూరి.శివపార్వతి హరిబాబు, కొండాయపాలెం, నక్కబొక్కలపాడు, వేమవరం, ఉప్పుమాగులూరు గ్రామాల ప్రజలు తమ అభిప్రాయాలను వెల్లడించారు. క్వారీల నిర్వహణ కారణంగా తమ గ్రామాల పరిధిలో కొంతమేర నిరుద్యోగ సమస్యకు పరిష్కారం లభిస్తుండగా, ఫ్యాక్టరీల వల్ల మరి కొందరికి ఉపాధి అవకాశం జరుగుతుందన్నారు. గ్రామాలలో జరిగే అభివృద్ధి పనులకు తమ వంతు చేయూత నిస్తున్నారని అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సీతారత్నం సర్వేయర్లు చంద్ర, రాజు, వీఆర్వోలు పాల్గొన్నారు.

భూముల రీ సర్వే రైతులకు ఉపయోగకరం

విశాలాంధ్ర-తర్లుపాడు : భూముల రీ సర్వే రైతులకు ఎంతో ఉపయోగ కరమని వైసీపీ నాయకుడు కలువా రామాంజనేయరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని నాగేండ్ల ముడుపు పంచాయతీ, పత్తేపురం గ్రామంలో భూముల రీ సర్వే కార్యక్ర మాన్ని అధికారులు బుధవారం చేపట్టారు. కే.రామాంజనేయరెడ్డి మాట్లాడుతూ ఈ రీ సర్వే వల్ల రాష్ట్రంలో భూవివాదాలన్నిటికి చెక్ పెట్టాలన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ముఖ్య ఉద్దేశమన్నారు. భూమి కలిగిన ప్రతి ఒక్కరికి శాశ్వత హక్కు కలిగి ఉండటం వలన ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వం చేపట్టిన అన్నిపథకాలు వర్తిస్తాయన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి మానస పుత్రికైన జగనన్న శాశ్వత భూహక్కు - భూ రక్ష (రీ సర్వే) కార్యక్రమంలో భాగంగా సమగ్ర రీ సర్వే 2023 ఆగస్టు కల్లా పూర్తిచేయాలని ప్రభుత్వం అధికారులను ఆదేశించిందన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 80 నుంచి 90 శాతం సివిల్ కేసులు భూమికి సంబంధించినవే ఉన్నాయన్నారు. ఇలాంటి సివిల్ వివాదాలకు చెప్పి పెట్టేందుకే ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందని రామాం జనేయరెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విలేజ్ రెవెన్యూ అధికారి విజయ భాస్కర్ రెడ్డి, గ్రామ సర్వేయర్లు భవాని,మస్తాన్ రెడ్డి, వెంకట రెడ్డి, పంచాయతీ కార్యదర్శి రాజేష్,వైస్ సర్పంచ్ చీదర్ల వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ రామసుబ్బమ్మ, వైసిపి నాయకులు తిరుమల అంజయ్య, కందుల ఎలీషా, మూడ మంచు పోలయ్య, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

సుకన్య యోజనను సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-బల్లికురవ : పది సంవత్సరాలలోపు వయసు ఉన్న ఆడపిల్లల తల్లి దండ్రులు కేంద్ర ప్రభుత్వం తపాలా కార్యాలయాల ద్వారా అందజేసే సుకన్య సమృద్ధి యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని అద్దంకి శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ అన్నారు. అద్దంకి సబ్ డివిజనల్ అధికారి లాహెూరి విష్ణు బుధవారం ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ కలసి ఈ పథకం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం రవికుమార్ మాట్లాడుతూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవడం ద్వారా బాలికల భవిష్యత్తుకు తల్లిదండ్రులు బంగారు బాట వేసిన వారవుతారు అన్నారు. నిత్యం పని ఒత్తిడిలో తల మునకలయ్యే గ్రామీణ ప్రాంత ప్రజలు, తమ పిల్లల భవిష్యత్తుకు భరోసా కల్పించే కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసు కోవటానికి కూడా కాస్తంత సమయం కేటాయించాలన్నారు.

నేడు వైజ్ఞానిక ప్రదర్శన

విశాలాంధ్ర-కంభం : కంభం పట్టణంలోని స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం మండల స్థాయి సైన్స్ ఫెయిర్ నిర్వహించ నున్నట్లు మండల విద్యాశాఖ అధికారి బి.మాల్యాద్రి ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని అన్ని ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల విద్యార్థులు ఉదయం 10 గంటలకు సైన్స్ ఫెయిర్‌లో పాల్గొని తాము రూపొందించిన ప్రాజెక్టులను ప్రదర్శించి వైజ్ఞానిక ప్రదర్శనను విజయ వంతం చేయాలని ఎంఈఓ తెలిపారు.

టీడీపీ కార్యకర్త చెంచునాయుడికి నివాళి

విశాలాంధ్ర-పామూరు : మండలంలోని కంబాలదిన్నె గ్రామానికి చెందిన గుత్తా చెంచు నాయుడు అకాల మృతి చెందాడు. బుధవారం దశదినకర్మ జరిగింది. మండల తెలుగు రైతు అధ్యక్షులు మన్నం రమణయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనే చెంచునాయుడు మృతి తెలుగుదేశం పార్టీకి తీరని లోటు అన్నారు. కార్యక్రమంలో ఏలూరు నరసింహా రావు, టిడిపి హై కోఆర్డినేటర్ గోళ్ళ వీరబాబు, తెలుగు యువత అధ్యక్షులు ఉడతా కిషోర్, గొల్ల మాల్యాద్రి, గురుస్వామి, గోళ్ళ అక్కమ్మ గారి నరసింహులు, చుంచు రామ్మూర్తి తదితరులు నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

విశాలాంధ్ర-అద్దంకి : మాండూస్ తుఫాన్ కారణంగా పంటలు దెబ్బతిని నష్టపోయిన రైతులను ఆదుకోవాలని అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుధవారం ఆయన జె.పంగులూరు మండలంలో భారీ వర్షాలకు దెబ్బతిన్న శనగ,మిర్చి,మొక్కజొన్న పంట పొలాలను రైతులతో కలసి పరిశీలించారు.ఈసందర్భముగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పంటలు నష్టపోయిన రైతులందరికీ ఈక్రాఫ్‌తో సంబందం లేకుండా తక్షణమే ఎన్యూమరేషన్ చేసి నష్టపరిహారం చెల్లించి రైతాంగాన్ని ఆదుకోవాలన్నారు. అన్నం పెట్టే అన్నదాతకు పార్టీలు అంట గట్టి వచ్చిన ఇన్పూ రెన్స్ వెనక్కు పంపిన ఘనత జగన్‌రెడ్డి పార్టీకే దక్కుతుం దన్నారు. తుఫాన్ కారణంగా దెబ్బతిన్న రైతులను ఆదుకోవడం చేతగాని,వ్యవసాయం తెలియని ముఖ్యమంత్రి ఉండటం రాష్ట్ర ప్రజల దౌర్భాగ్యం అన్నారు.

దుండగులను కఠినంగా శిక్షించండి

విశాలాంధ్ర-చీరాల : అంబేద్కర్ విగ్రహాన్ని తొలగించిన దుండగులను కఠినంగా శిక్షించాలని దళిత బహుజన పార్టీ జిల్లా అధ్యక్షులు షేఖ్ జిలాని అన్నారు. బుధవారం చీరాల తహసీల్దార్ కార్యాలయం వద్ద దళిత బహుజన పార్టీ ఆధ్వర్యంలో అన్నమయ్య జిల్లాలోని రాయచోటిలో అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో షేక్ జిలాని మాట్లాడుతూ రాజ్యాంగాన్ని రచించిన మహనీయుని విగ్రహాన్ని తొలగించిన దుండగులను కఠినంగా శిక్షించాలని అన్నారు. నేటికి రాజ్యాంగ ఫలాలు అనుభవిస్తున్న దుండగులు ఇటువంటి చర్యలకు పాల్పడుతున్నారని చట్టపరంగా వీరిని కఠినంగా శిక్షించి ఇటువంటి చర్యలు పునరావృతం కాకుండా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో షేఖ్ జిలాని బాషా,షేక్ షఫీవుల్ల, లావణ్య, రాజా, అబ్దుల్ ఖాదర్ పాల్గొన్నారు.

నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటుంది

విశాలాంధ్ర-కనిగిరి : తుఫాన్ దాటికి పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందని ఎమ్మెల్యే బుర్ర మధుసూదన్ యాదవ్ అన్నారు. బుధవారం వ్యవసాయ అధికారులతో మండాస్ తుఫాన్ వల్ల జరిగిన నష్టం గురించి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే బుర్ర మాట్లాడుతూ కనిగిరి నియోజక వర్గంలో సుమారు 40,233 ఎకరాలలో పంట నష్టం జరిగినట్లు తెలిపారు. మినిము, బొబ్బర, శనగ, మిరప, వరి, పత్తి, జొన్న, పొగాకు, పొద్దు తిరుగుడు పంటలు నష్టపోయినట్లుగా అంచనా వేశారు. రైతులందరికీ పూర్తిస్థాయిలో నష్టపరిహారం వచ్చునట్లుగా ప్రయత్ని ంచాలని అన్నారు. పంటలకు ఈక్రాప్ చేయకపోతే ఈ క్రాప్ చేపించి వారికి పంట నష్టం,ఇన్సూరెన్స్ మంజూరు అయ్యేలా అధికారులు సరోజా పాల్గొన్నారు.గత సంవత్సరం 135 మంది రైతులకు పంట నష్టం జరిగితే నష్టపరిహారం అందలేదని శాసనసభ్యులు ప్రయత్నాలు చేయడం వలన నష్టపరిహారం నిధులు మంజూరు అయినట్లు అధికారులు తెలిపారు.వస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫూర్, సానికొమ్ము రంగనాయకులరెడ్డి, ఏడిఏ రమణ, ఆరు మండలాల ఏవోలు పాల్గొన్నారు.

కష్ట పడి చదువుకోండి ఉన్నత స్థితికి చేరుకోండి

విద్యార్థులకు సీఐ భీమా నాయక్ పిలుపు

విశాలాంధ్ర-మార్కాపురం : ఏ1 గ్లోబల్ ఇంజనీరింగ్ కళాశాలలో యాంటీ ర్యాగింగ్‌పై పోలీసు శాఖ ఆధ్వర్యంలో బుధవారం విద్యార్థులకు అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీఐ యమ్ భీమానాయక్, రూరల్ ఎస్ఐ ఆర్ సుమన్‌లకు కళాశాల చైర్మన్ డాక్టర్ యమ్.షంషీర్ అలీభేగ్ శాలువలతో సన్మానించారు. జరిగిన సదస్సులో సిఐ భీమా నాయక్ మాట్లాడుతూ రోజు రోజుకు పెరుగుతున్న పోటీ ప్రపంచంలో కష్ట పడి చదివి మంచి ఉత్తీర్ణత సాధించి ఉన్న స్థాయికి చేరుకోవాలని విద్యార్థులకు సూచిం చారు. పరిధికి మించి ర్యాగింగ్ చేయడం, ఇతరుల మనోభావాలను, ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసే విధంగా వ్యవహరించడం చట్టరీత్యా తప్పని, అలాచేస్తే అటువంటి వారిపై కేసులు నమోదు చేయడం జరుగు తుందని, ఒకసారి పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు అయితే అ విద్యార్థి భవిష్యత్తుకు చాల ఇబ్బందిగా వుంటుందని హెచ్చరించారు. తమ పిల్లలు ఉజ్వల భవిష్యత్తులో ఉండాలని తల్లిదండ్రులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటు న్నప్పటికి, మరోవైపు ఎంతో కష్ట పడుతూ కళాశాలకు మిమ్మలను పంపు తున్నారనే విషయాన్ని నిరంతరం పరిగణనలోకి తీసుకుని, అందుకు తగ్గట్టుగా వ్యవహరించాలని విద్యార్థులకు సూచించారు. రూరల్ ఎస్ఐ ఆర్ సుమన్ మాట్లాడుతూ జీవితాలను చిన్నా భిన్నం చేసే చేదు వ్యసనాలకు దూరంగా ఉంటూ క్రమశిక్షణతో సన్మార్గంలో పయనించాలని విద్యార్థులకు హితవు పలికారు. అలాగే విజ్ఞాన్ని పెంపొందించే మంచి పుస్తకాలను, సాహిత్యాన్ని చదవాలని సూచించారు. నాలుగు సంవత్సరాల పాటు ఇంజనీరింగ్ కష్టపడి చదివితే ఇక జీవింతాం సంతోషంగా గడపవచ్చని ఎస్ఐ సుమన్ విద్యార్థులకు ఉద్బోధించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్ శ్రీధర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

దివ్యాంగులను ఆదరించడం అందరి బాధ్యత

విశాలాంధ్ర-మార్కాపురం టౌన్ : మానసిక వికలాంగులను ఆదరించడం అందరి బాధ్యత అని సబ్ కలెక్టర్ సేదు మాధవన్ అన్నారు. బుధవారం పట్టణంలోని జవహర్ నగర్‌లో స్ఫూర్తి వెల్ఫేర్ సొసైటీ మానసిక దివ్యాంగుల పాఠశాలను ఆకస్మికంగా సందర్శించడం జరిగింది. సబ్ కలెక్టర్ మాట్లాడుతూ పిల్లల యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాఠశాలలో ఏవైనా సమస్యలు ఉన్నట్లయతే తమ దృష్టికి తీసుకురావాలని ప్రిన్సిపాల్, ఇతతర ఉపాధ్యాయ బృందంకు సూచించారు. సబ్ కలెక్టర్ వెంట పలువురు అధికారులు ఉన్నారు.

మిస్టరీ వీడిన చంద్రబాబు మృతి కేసు

విశాలాంధ్ర-వేటపాలెం : మండలంలో ఈ నెల 5వ తేదీన మృతి చెందిన బాపయ్య నగరకు చెందిన పసుమర్తి పున్నమి చంద్రబాబు (36) మిస్టరీ వీడింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు బాపయ్య నగర్‌లో పక్కపక్కనే నివసిస్తున్న పసుమర్తి పొన్నమి చంద్రబాబు, సోమన హరిప్రసాద్ ఇల్లు పక్క పక్కనే ఉంటాయి. వీరు పాత కక్షల నేపథ్యంలో తరచూ గొడవ పడుతూ ఉంటారు. ఈ నెల నాలుగో తేదీ ఇరువురు గొడవపడి హరిప్రసాద్ చంద్రబాబును కర్రతో కొట్టి గాయపరిచగా అనంతరం చంద్రబాబు ఇంటికి వెళ్లి పడుకొని తెల్లవారి లేవకపోగా గమనించిన అతని భార్య హాస్పిటల్ తీసుకెళ్లగా అప్పటికే చంద్రబాబు మరణించినట్లు వైదుడు నిర్ధారించారు. మృతుని భార్య అయిన పసుమర్తి వెంకట నాగవర్ధిని ఇచ్చిన ఫిర్యాదు మేరకు అనుమానాస్పద కేసుగా పోలీసులు నమోదు చేశారు. పోస్టుమార్టం రిపోర్టు ఆధారంగా ఈ కేసును 304 /2 నమోదు చేసినట్లు సీఐ తెలిపారు. బుధవారం హరిప్రసాద్‌ను ఆయన ఇంటి వద్ద అరెస్టు చేసి నిందితుడిని కోర్టుకు హాజరు పరిచినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఎస్సై జి సురేష్ పాల్గొన్నారు.

1న కనిగిరిలో అన్న క్యాంటీన్ ప్రారంభం

విశాలాంధ్ర-పామూరు : పేదల కడుపు ఒక పూటైనా నింపాలన్న సదుద్దేశంతో మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు పేరుతో గత తెలుగుదేశం ప్రభుత్వం అన్నా క్యాంటీన్‌లు రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటుచేసి ఐదు రూపాయలకు భోజనం పెట్టింది. అయితే 2019లో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా క్యాంటీన్‌లు మూత వేయడం జరిగింది. అన్నా క్యాంటీన్లు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయాలని మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. నియోజకవర్గ కేంద్రమైన కనిగిరిలో అన్నా క్యాంటీన్ ఏర్పాటుకు మాజీ శాసనసభ్యులు టిడిపి ఇన్చార్జ్ ఉగ్ర నరసింహారెడ్డి సంకల్పించారు. తమ సొంత నిధులతో పామూరు రోడ్డులోని అమరావతి గ్రౌండ్‌లో అన్నా క్యాంటీన్‌ను నిర్మించారు. 1 జనవరి 2023న అన్నా క్యాంటీన్‌ను ప్రారంభించుటకు ఏర్పాట్లు పూర్తి చేశారు. ప్రతిరోజు అన్నదాన నిర్వహణకు స్వచ్ఛందంగా దాతలు ముందుకు వచ్చి అన్నదానం నిర్వహించే తేదీలను నమోదు చేయించుకోవాలని ఉగ్ర నరసింహారెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం స్పందించిన మాజీ జెడ్పిటిసి బోల్లా మాల్యాద్రి చౌదరి మనవడు, మనవరాలు పుట్టినరోజులు జనవరి2, మార్చి4న అన్నదాన నిర్వహణకు నమోదు చేయించుకున్నారు. అలాగే కనిగిరి మాజీ శాసనసభ్యులు ఇరిగినేని తిరుపతి నాయుడు జయంతి సెప్టెంబర్ 20న, టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడ వెంకటేశ్వర్లు పుట్టినరోజు ఆగస్టు 15న, పువ్వాడి రామకృష్ణ పుట్టినరోజు నవంబర్ 2న, ఏలూరి వెంకటకృష్ణ పుట్టినరోజు ఏప్రిల్ 15 న, మాజీ ఎంపీటీసీ ఇర్రి కోటిరెడ్డి కుమార్తె, కుమారుడు పుట్టినరోజులు ఏప్రిల్ 4, మార్చి 10న, దేవరపు మాల్యాద్రి మనవడు పుట్టినరోజు జూలై 17న, తెలుగు విద్యార్థి జిల్లా మాజీ కార్యదర్శి పోక నాయుడు కుమార్తె పుట్టినరోజు జనవరి 17న అన్నదానం కార్యక్రమంలో భాగస్వాములు అయ్యేందుకు పేర్లు నమోదు చేసుకున్నారు.

104 వైద్య సేవలు వినియోగించుకోవాలి

విశాలాంధ్ర-ముండ్లమూరు : గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు 104 వాహనం ద్వారా ఫ్యామిలీ ఫిజిషియన్ వైద్య సేవలను సద్విని యోగం చేసుకోవాలని వైద్యాధికారి బి.మధు శంకర్ అన్నారు. మండలంలోని మారెళ్ళ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో గల నూజిళ్లపల్లి గ్రామంలో బుధవారం ఫ్యామిలీ ఫిజిషియన్ వైద్య శిబిరం నిర్వహించారు. వైద్యాధికారి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతా లలోని ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రత పాటించిన ట్లయితే వ్యాధులు దరిచేరవన్నారు. ఈ శిబిరంలో 55 మందికి వైద్య పరీక్షలు నిర్వ హించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

దెబ్బతిన్న పంటలను పరిశీలించిన ఏడీఏ

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మాండూస్ తుఫాన్ ప్రభావంతో కురిసిన వర్షాలకు దెబ్బతిన్న మినుము బొబ్బర్లు పప్పు సెనగ పొగాకు పంటలను బుధవారం మండల కేంద్రమైన కొనకనిమెట్ల లోని పంటలను దర్శి ఏడిఏ అర్జున్ నాయక్ పరిశీలిం చారు. దెబ్బతిన్న పంటలను నష్టం అంచనాలను తయారుచేసి జాబితాలను ఉన్నతాధికారులకు పంపాలని వ్యవసాయా ధికారికి సూచించారు. మండలంలోని గొట్లగట్టు నాగంపల్లి కాట్రగుంట గరిమలపెంట చినమనగుండం పెదారికట్ల గ్రామాల్లో దెబ్బతిన్న మినుము బొబ్బర్లు పప్పు సెనగ పంటలను మండల వ్యవసాయ అధికారి కే ప్రసన్న రంగలక్ష్మి పరిశీలించారు. పంటలు దెబ్బతిన్న రైతులు ఆయా గ్రామాల పరిధిలోని రైతు భరోసా కేంద్రాల్లో పంట నష్టం అంచనాలను నమోదు చేయించుకోవాలన్నారు రబీలో సాగు చేసిన బొబ్బర్లు పప్పు సెనగ మీ నువ్వు ఈ క్రాప్ నమోదు తప్పనిసరిగా చేయించుకోవాలని కోరారు. ఈమెతో పాటు ఆయా గ్రామాల గ్రామ వ్యవసాయ సహాయకులు రైతులు ఉన్నారు.

మాండస్ తుపానుకు నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

- ఎరువులు, పురుగుమందులు సబ్సిడీపై అందచేయాలి
- సీపీఎం రాష్ట్రకార్యదర్శి వి.శ్రీనివాసరావు

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : మాండూస్ తుపాన్‌కు రైతులు కోలుకోలేని పరిస్థితి నెలకొందని తక్షణమే ప్రభుత్వం ఆదుకోవాలని సిపియం రాష్ట్రకార్యదర్శి వి.శ్రీనివాసరావు డిమాండ్ చేసారు. బుధవారం నాగులుప్పలపాడు మండలంలోని ఉప్పుగుండూరు చదలవాడ నాగులుప్పల పాడు తదితరగ్రామాల్లో తుపాన్‌కు దెబ్బతిన్న శనగ మిర్చి, పొగాకు వరి తదితర పంటలను సిపియం బృందం పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులు దెబ్బతిన్న పంటలను కాపాడుకోవడానికి పలుఇబ్బందులు ఎదుర్కొంటున్నా రన్నారు. ఏ పంట చూసిన చేతికీ వచ్చే పరిస్థితి కనిపించడం లేదన్నారు. ఇప్పటికే ఎకరానికి సుమారు లక్ష రూపాయలు ఖర్చుచేసారు అని అన్నారు. కానీ ఓక్కరూపాయికూడ తిరిగి వచ్చేపరిస్థితి కనబడలేదని అన్నారు. అదేవిదంగా నాగన్నవాగు డైనేజి పూడికతో నిండుకొని వరదనీరు బయట పోయేమార్గం లేక ప్రక్కనేఉన్న 2వేల ఎకరాలు మాగాణి భూములు నీటమునిగి నష్టపోతున్నారన్నారు. పూడిక తీయించి రైతులను ఆదుకోవాల్సిన అవసరం ఉందన్నారు. బాపట్ల ప్రకాశం జిల్లాల పరిధిలో రైతులంతా ఐక్యంగా కలిసి వస్తే రెండుజిల్లాల కలెక్టర్లతో సంప్రదించి పరిష్కారమార్గం అడుగుదామన్నారు. ప్రభుత్వం పునరాలోచించి నష్టపరిహారం పెంచేవిదంగా చర్యలు తీసుకోవాలన్నారు దాంతోపాటుగా కరీఫ్ పంటలన్నింటికీ భీమాసౌకర్యం కల్పించీ ఆదు కోవాలన్నారు. అప్పుడే రైతులు వ్యవసాయం చేయగలుగుతారన్నారు. ఈకార్యక్రమంలో సిపియం జిల్లానాయకులు ఎస్ కె మాబు, టి.శ్రీకాంత్, కౌలురైతు సంఘం జిల్లాకార్యదర్శి వి బాలకోటయ్య, రైతుసంఘం మండల కార్యదర్శి కాకాని సుబ్బా రావు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

సమయానికి రాని అధికారులపై ఆగ్రహం

విశాలాంధ్ర-పీసీపల్లి : స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం నిర్వ హించిన సర్వసభ్య సమావేశాన్ని అధికారులు మమ అనిపించారు. ఉదయం 11 గంటలకు జరగాల్సిన సర్వసభ్య సమావేశం అధికారులు లేటుగా రావడంతో రెండు గంటల ఆలస్యంతో అధికారుల ఆలస్యంపై ఎంపీడీవో జడ్పిటిసి ఎంపీపీలు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. సర్వసభ్య సమావేశం నిర్వహించేందుకు ఒకరికొకరు ఎదురు చూసుకోవటం రెండు గంటలపాటు సాగింది. చివరికి రెండు గంటల ఆలస్యంగా కొందరు అధికారులు, ప్రజా ప్రతినిధులు హాజరు కావడంతో సమావేశం ప్రారంభమైంది. మండల స్థాయి అధికారులు మాత్రమే హాజరవ్వాలి అని ఆదేశించినప్పటికీ కొన్ని శాఖలకు సంబంధించిన అధికారులు కిందిస్థాయి అధికారులను సమావేశానికి పంపించారు. మరికొందరు గైర్హాజరయ్యారు. దీంతో తీవ్ర అసహనానికి గురైన ఎంపీడీవో జడ్పిటిసి ఎంపీపీ సమావేశాన్ని మొక్కుబడిగా నిర్వహించి మమ అనిపించారు. అనంతరం మాట్లాడిన అధికారులు తమ శాఖలకు సంబంధించిన ప్రభుత్వ పథకాలు ప్రజలకు సక్రమంగా చేరే విధంగా దోహద పడుతున్నా మని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు, సర్పంచులు, మండల అధికారులు వైఎస్ఆర్సిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

రైతులు యాజమాన్య పద్ధతులను ఆచరించాలి

విశాలాంధ్ర-యద్దనపూడి : ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పంటలు దెబ్బతిన్నందున రైతులు యాజమాన్య పద్ధతుల్లో పంటలను కాపాడు కోవాలని వ్యవసాయ శాఖ అధికారి చల్లగుండ్ల ఆదినారాయణ అన్నారు. మండలంలోని యద్దనపూడి, యనమదల, గన్నవరం, జాగర్ల మూడి గ్రామాల్లో ఆయన విస్తృతంగా పర్యటించి పంట పొలాలను పరిశీలించారు. ఏవో మాట్లాడుతూ మండలంలో ఈఏడాది మినుము, మొక్కజొన్న, మిరప, శనగ పంటలను రైతులు సాగు చేశారని అన్నారు. మొక్కజొన్న పంట పెరుగుదల దశలో ఉన్నందున అధికంగా కత్తెర పురుగు ఆవహించే అవకాశం ఉందని తెలిపారు. పంట ఈ దశలో వేళ్ళ ద్వారా పోషకాలు తీసుకుంటాయని అన్నారు రైతులు పంటలు కాపాడుకోవడానికి మండల వ్యవసాయ శాఖ కార్యాలయాన్ని సందర్శించి సలహాలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ ఎం మోహన్‌రావు విఏఏ వినయ్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు అందుబాటులో ఉండండి

వ్యవసాయ అధికారులకు సబ్ కలెక్టర్ మాధవన్ సూచన

విశాలాంధ్ర-మార్కాపురం : జిల్లా వనరుల కేంద్రం ఆధ్వర్యంలో మార్కాపురం సబ్ డివిజన్ పరిధిలోని ఆర్.బీ.కె సిబ్బందికి ప్రస్తుత పంటలపై బుధవారం అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యమానికి ముఖ్య అతిథిగా హాజరైన సబ్ కలెక్టర్ సేతు మాధవన్ మాట్లాడుతూ ఆర్.బీ.కె సిబ్బంది రైతులకు అందుబాటులో ఉంటూ, ప్రతీ రోజు క్షేత్ర స్థాయి పర్యటన చేస్తూ, పంటలలో వచ్చే తెగుళ్ల గురించి, సూక్ష్మ పోషకాల లోపాల గురించి తెలియజేస్తూ, వారికి సలహాలు, సూచనలు ఇవ్వాలని తెలియజేసారు. ముఖ్యంగా తుపానులు సంభవించిన ప్పుడు, ఆ సమయంలో రైతులు ఆచరించవలసిన పద్ధతుల గురించి తెలియజేయాలని తెలిపారు. ఆత్మా పీ.డీ అన్నపూర్ణ మాట్లాడుతూ ప్రస్తుతం రైతులు తమ పంట పొలాలలో ఎక్కువగా రసాయనిక ఎరువులు వాడ టం, సేంద్రియ ఎరువులు, జీవన ఎరువులు వాడకాన్ని తగ్గించడం వలన భూమి నిస్సారమవుతుందని, ఇందు మూలంగా మొక్కకు కావా ల్సిన పోషకాలు అందక వేసిన పంటలు ఎదుగుదల లేక, దిగుబడి తగ్గడమే కాకుండా, నాణ్యత కూడా తగ్గుతుందని ఆమె తెలియజేసారు. ఈ విషయాలను రైతులకు తెలియజేయాలని ఆమె ఆర్.బీ.కె సిబ్బందికి తెలిపారు. అదేవిధంగా ఒంగోలు డాట్ శాస్త్రవేత్త రమేష్ ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు వరి, మొక్కజొన్న, మినుము, పెసర, కంది, ప్రత్తి పంటలలో చేపట్టవలసిన సమగ్ర సస్యరక్షణచర్యల గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు రమాదేవి, ఏఓ డి.శ్రీనివాసులు, పెద్దారవీడు ఏ.ఓ బుజ్జిబాయి, తర్లుపాడు ఏ.ఓ చంద్రశేఖర్, కంభం ఏ.ఓ స్వరూప, అర్ధవీడు ఏ.ఓ మహమ్మద్, డిఆర్‌సి ఏఓ శైలజ, ఏ.ఈ.ఓ పాపారావు పాల్గొన్నారు.

అసైన్మెంట్ కమిటీలో అర్హులను గుర్తించాలి

ఒంగోలు ఆర్డీవో విశ్వేశ్వరరావు

విశాలాంధ్ర-ముండ్లమూరు : అసైన్మెంట్ కమిటీలో పేద బడుగు బలహీన వర్గాల అర్హులైన వారిని గుర్తించాలని ఒంగోలు ఆర్డీవో వి విశ్వేశ్వరరావు అన్నారు. స్థానిక తహసిల్దార్ కార్యా లయంలో బుధవారం వీఆర్వోలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసైన్మెంట్ కమిటీలో అర్హులైన వారిని గుర్తించి వారి వివరాలతో కూడిన నివేదిక అందజేయాలన్నారు. రికార్డులలో చనిపోయిన వారిని తొలగించి వారి వారసులను నమోదు చేయాలన్నారు. ఇతరులు అనే ఖాతా లేకుండా ఉండాలన్నారు. ఫీల్డ్ లెవల్లో ప్రతి సర్వే నెంబరు సంబంధించి గ్రామ కోర్ కమిటీ పరిశీలించి సంబంధిత రికార్డులను అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ సర్వేయర్ రాజేంద్రప్రసాద్, తహసీల్దార్ ఎస్ ఉషారాణి, డిప్యూటీ తహసీల్దార్ టి.రవికాంత్, డిప్యూటీ తహసీల్దార్ జి పుల్లారెడ్డి, వ్యవసాయ అధికారిని ఎన్ మేరమ్మ, సీనియర్ అసిస్టెంట్ శేషగిరిరావు వీఆర్వోలు పాల్గొన్నారు.

బెజవాడ ప్రభాకరరావుకు మాతృవియోగం

విశాలాంధ్ర-దొనకొండ: సీపీఐ దొనకొండ శాఖ కార్యదర్శి బెజవాడ ప్రభాకరరావుకు తల్లి బెజవాడ శ్యామలమ్మ (67) గుండె పోటుతో మంగళవారం సాయంత్రం మృతి చెందారు. సీపీఐ దర్శి నియోజకవర్గం ఏరియా సహాయ కార్యదర్శి కూరేటి బాలయ్య, మండల కార్యదర్శి చెన్నెబోయిన గురుమూర్తి, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆర్.కరుణానిధి, రుద్రసముద్రంశాఖ కార్యదర్శి బచ్చలకూరి మరియ దాసు, దొనకొండ సహాయ కార్యదర్శి గూడూరి రత్నం, బీఎస్పీ నాయకులు ఇత్తడి జోషి శ్యామలమ్మ భౌతిక దేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి, ప్రభాకరరావు కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

జగనన్న భూ హక్కుపై శిక్షణ

బాపట్ల జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్

విశాలాంధ్ర-చీరాల : వైయస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు భూరక్ష పథకం రాష్ట్ర వ్యాప్తంగా వ్యవసాయ గ్రామ కంఠలు సర్వే, డూప్లికేట్ రికార్డులు, భూ వివాదాల పరిష్కారమే లక్ష్యంగా ప్రవేశ పెట్టిందని అధికారులు చిత్తశుద్ధితో త్వరితగతిన రీ సర్వే పూర్తిచేయాలని బాపట్ల జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ అన్నారు. బుధవారం చీరాలలోని పద్మశాలి కల్యాణ మండపంలో రీ సర్వే పై అధికారులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ విజయ కృష్ణన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా ఈ పథకాన్ని తీసుకొచ్చిందని, ఇకపై గ్రామాలలో కానీ పట్టణాలలో కానీ భూ తగాదాలు లేకుండా చట్టపరంగా చర్యలు తీసుకునేలా శాశ్వత భూ హక్కు పథకాన్ని ప్రవేశ పెట్టారని అన్నారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ డా కె శ్రీనివాసులు, చీరాల ఆర్డీ ఓ పాతకోట సరోజిని, తహసీల్దార్లు ఆర్ఐలు, వీఆర్వోలు, సర్వేయర్లు, రెవెన్యూ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

విలేకరి పోలేపల్లి మహేష్‌కు మాతృవియోగం

విశాలాంధ్ర-అర్ధవీడు : ఆంధ్రప్రభ అర్ధవీడు విలేఖరి పోలేపల్లి మహేష్ మాతృవియోగం పొందారు. మహేష్ మాతృమూర్తి పోలేపల్లి బాపనమ్మ మంగళవారం తెల్లవారు జామున విపరీతమైన తలనొప్పితో భాద పడుతున్నారు. గుర్తించిన మహేష్ వెంటనే ఓ ప్రయివేటు వైద్యుని వద్ద ప్రాథమిక వైద్యం చేయించారు. మెరుగైన వైద్యం కోసం వెంటనే మార్కాపురం తరలించారు. అక్కడి వైద్యులు వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించారు. ఆరోగ్య పరిస్థితి విషమించిందని గుర్తించి మెరుగైన వైద్య సౌకర్యాలు ఉన్న ప్రాంతానికి తరలించాలని భయాలు దేరే లోపు ఆమె తుదిశ్వాస విడిచారు. కుటుంబ సభ్యులు శోక సంద్రంలో మునిగిపోయారు. బాధా తప్త హృదయాలతో బుధవారం అంత్య క్రియలు నిర్వహించారు. మహేష్కు తండ్రి, భార్య, ఇద్దరు కుమార్తెలు, సోదరి, సోదరుడు వున్నారు.

పేద విద్యార్థినికి సూర్యశ్రీ సేవా ట్రస్ట్ ఆర్థికసాయం

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : పట్టుదల ఉంటే ఎంతటి లక్ష్యం ఐనా సాధించవచ్చని ఈ అమ్మాయి నిరూపించింది. వివరాల్లోకెళితే పేరు యాదమ్మ తెలంగాణలోని వనపర్తి జిల్లాని కుగ్రామం. ఆమెది చాలా నిరుపేద కుటుంబం. ముగ్గురు అక్కా చెల్లెళ్ళలో చివరామె. యాదమ్మ ఏఎన్ఎం నర్సు కోర్సులో 90 మార్కులు పైగా సాధించి చదువుకి పేదరికం అడ్డు రాదని నిరూపించింది. పై కోర్సు జీఎన్ఎమ్ నర్స్ ట్రైనింగ్ కోర్సు ప్రవేశానికి ఆర్థిక ఇబ్బందులు ఎదురయ్యాయి. దిక్కు తోచని యాదమ్మ ఫేస్బుక్ ద్వారా సూర్య శ్రీ దివంగుల చారిటబుల్ ట్రస్టు సెక్రెటరీ సర్దార్ భాషను సంప్రదించింది. సర్దార్ తక్షణమే స్పందించారు. దాతలు ప్రవాస భారతీయులు అయినటువంటి సుమంత్ రామినేని 32000 రామ్ బోది పూడి 12000 సహకారంతో హైదరాబాదులో నర్సు జీఎన్ఎం కోర్సు చేర్చుటకు రూ.44,000లో ఆర్థిక సాయాన్ని ఏషియన్ హాస్పిటల్స్ న్యూరో సర్జన్ డాక్టర్ బొడ్డపాటి రాజశేఖర్, డాక్టర్ మానస చేతుల మీదుగా ఒంగోలు సుందరయ్య భవనం రోడ్డులోని ఏసియన్ హాస్పిటల్ నందు బుధవారం యాదమ్మకు అందచేశారు. ఈ సేవా కార్యక్రమంలో ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మారెళ్ళ సుబ్బారావు, ట్రస్ట్ సెక్రెటరీ సర్దార్ భాష, మాజీ కౌన్సిలర్ తన్నీరు సురేష్ పాల్గొన్నారు.

నూతన వధూవరులకు ఆశీర్వాదం

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి పవిత్ర ఫంక్షన్ హాల్‌లో బుధవారం భూతలపల్లి వారి వివాహ కార్యక్రమంలో కనిగిరి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. అదేవిధంగా వివాహ కార్యక్రమానికి హాజరైన పలువురు వైసిపి నాయకులతో వారు ఆత్మీయంగా పలకరించుకున్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు మూలే గోపాల్‌రెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు వీరంరెడ్డి బ్రహ్మారెడ్డి, మాజీ అంజుమన్ కమిటీ అధ్యక్షులు షేక్ లతీఫ్, ,ఎస్ఐ శివన్నారాయణ రెడ్డి, యం ఎస్ యం కాలేజీ డైరెక్టర్ ఏలూరి సుబ్బారావు, వెంకట్రావు, ఫణీంద్రరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాలువ నిర్మాణం సమస్యలు పరిష్కరిస్తాం

విశాలాంధ్ర-చీరాల : వార్డు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్య ను పరిష్కరిస్తామని 5 వార్డు కౌన్సిలర్ సూరగాని లక్ష్మి అన్నారు. ఆ వార్డు పరిధిలోని కటకంవారి వీధిలో మురిగినీరు పారుదలకు రోడ్డు వెంట సైడు కాలువ లేకపోవడంతో వార్డు ప్రజలు వారి సమస్యను కౌన్సిలర్ ద ృష్టికి తీసుకురావటం జరిగింది. ఈ నేపథ్యంలో వెంటనే స్పందించిన కౌన్సిలర్ సురగాని లక్ష్మి స్థానికుల వద్దకు వెళ్లి ఆ ప్రాంత మహిళలతో మాట్లాడి సమస్యను గుర్తించారు. వెంటనే సంబంధిత అధికారులుతో, సచివాయ సిబ్బందితో మాట్లాడి ఆ ప్రాంత వాసుల సమస్యను పరిష్కరించే దిశాగా సహకారాన్ని అందజేశారు. దీంతో ఆ ప్రాంతంలో కాలవ నిర్మాణం జరిగింది. బుధవారం ఆ వార్డులో సూరగాని లక్ష్మి నరసింహారావు దంపతులు పర్యటించి సైడ్ కాలవ నిర్మాణంను పరిశీలించారు. తమ సమస్యను అధికారులతో చర్చించి కాలువ నిర్మాణ సమస్యను పరిష్కరించిన వార్డు కౌన్సిలర్ సూరగాని లక్ష్మికు స్థానికులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

నీటి వాడకంపై రైతులకు అవగాహన

భూగర్భ జల శాస్త్రవేత్త జ్యోతిర్మయి

విశాలాంధ్ర-తర్లుపాడు : తర్లుపాడు మండలం, కలుజువ్వలపాడు పంచాయతీలోని గంగ్లోపల్లి గ్రామంలో ఆంధ్రప్రదేశ్ సమీకృత సాగునీరు మరియు వ్యవసాయ పరివర్తన పథకంపై రైతులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భూగర్భజల శాఖ శాస్త్రవేత్త జ్యోతిర్మయి రైతులకు అవగాహన సదస్సుకు హాజరయ్యారు. ఆమె మాట్లాడుతూ రైతులు సాగు చేసుకునే పంటలకు, నీరు, ప్రణాళి కాబద్ధంగా ఉపయోగించుకోవాలని వివరించడం జరిగింది. పంటలు సాగు చేసి రైతులందరూ నీటి వాడకంలో అంచనాలు తప్పనిసరిగా వేసుకోవాలన్నారు. వరి పంటకు ఎంత నీరు అవసరం, ఆరుతడి పంటలకు ఎంత నీరు అవసరం అనే విషయాలను క్షుణ్ణంగా రైతుల అవ గాహన చేసుకుని పంటలు పండించుకోవాలని రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో రోశమ్మ, ఎఫర్డ్ సంస్థ సిబ్బంది కె.సుధాకర్, నారాయణరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

గృహ ప్రవేశ కార్యక్రమంలో ముత్తుముల

విశాలాంధ్ర-గిద్దలూరు : పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో దప్పిలి రంగస్వామిరెడ్డి, అంజలి నూతన గృహ ప్రవేశంలో బుధవారం మాజీ శాసనసభ్యులు నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ ముత్తుముల అశోక్‌రెడ్డి పాల్గొన్నారు. అనంతరం యజమాని రంగ స్వామి రెడ్డి దంపతులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఈ గృహప్రవేశ కార్యక్రమంలో పట్టణ టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

ఇరిగేషన్ కాలువలు మాయం

ఇందులో భాగస్వాములు ఎవరు..?
ఇరిగేషన్ వారా..? లేక రెవెన్యూ వారా..?

విశాలాంధ్ర-కంభం :

రాజు గారి చేపల చేరువు సినిమా అందులో చేపల చెరువు మాయమవడం మీకు గుర్తే ఉంటుంది. అలానే ఉంది ప్రకాశం జిల్లా కంభం పట్టణంలో పంట కాలువలు మాయమయ్యాయి. సినిమాలో లేని చెరువు మాయమైంది. కానీ ఇక్కడ కంభంలో మాత్రం ఎప్పటి నుండో ఉన్న పంట కాలువలు మాయమయ్యాయి. ఇదేమరి మన కంభం అధికారుల మాయాజాలం. అసలు ఈ పని ఎవరిది ఇరిగేషన్ వారి మాయా..? లేక రెవెన్యూ వారి మాయా..? ఏది ఏమైనా మొత్తం మీద కంభం పట్టణంలోని స్థానిక వై జంక్షన్, జాతీయ రహదారి వెంట మరియు పట్టణంలోని ఇతర ప్రాంతాల్లోని పంట కాలువలు మాయమయ్యాయి. పంట కాలువలు స్థానంలో రియల్ ఎస్టేట్ ప్లాట్లు, మేడలు మిద్దెలు వెలిశాయి. మరి కొంతమంది నిబంధనలకు నీళ్లు వదిలి ఇరిగేషన్ కాలువల మీదకు ఇంటి నిర్మాణాలు ఏర్పాటు చేశారు. అంతేకాకుండా కాస్తో కూస్తో ఉన్న కాలువలు మొత్తం ప్లాస్టిక్ వ్యర్థాలతో, చెత్తా చెదారంతో నిండిపోయి డంపింగ్ యార్డులను తలపిస్తున్నాయి. పలు వీధుల్లోని ప్రజలు దోమలతో విషజ్వరాలతో అల్లాడుతున్నా సంబంధిత అధికారులు మాత్రం చోద్యం చూస్తారే తప్ప ప్రజలకు ఉపయోగకరంగా పని చేయరు.

డబుల్ లైన్ పరిశీలించడానికి వచ్చిన సబ్ కలెక్టర్‌కు పంట కాలువలపై ఫిర్యాదు

కంభం పట్టణానికి 544డి డబుల్ లైన్ ల్యాండ్ పరిశీలనకు వచ్చిన సబ్ కలెక్టర్ సేతు మాధవన్ దృష్టికి పంట కాలువల ఆక్రమణల గురించి ప్రజలు మరియు పలువురు విలేకరులు తీసుకెళ్లగా స్పందించిన ఆయన పంట కాలువలను అలా ఎలా ఆక్రమిస్తారని, అలా చేయడం వలన రైతులు నష్టపోతారని వెంటనే ఈ సమస్యను పరిష్కరించాలని డిప్యూటీ తహశీల్దార్ మంజునాథ్‌కు సూచించారు. రైతులు ఇబ్బంది పడితే సహించేది లేదన్నారు. వీఆర్వోలు, సర్వేయర్ రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ఆరోగ్యంపై ప్రతి ఒక్కరూ శ్రద్ధ పెట్టాలి

విశాలాంధ్ర-ఒంగోలు : ఆరోగ్యంపై ప్రతి ఒక్కరూ శ్రద్ధ పెట్టాలని జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ సూచించారు. కలెక్టరేట్‌లోని ఉద్యోగుల కోసం చెన్నైకి చెందిన గ్లెన్ ఈగల్స్ గ్లోబల్ హెల్త్ సిటీ ఆసుపత్రి వైద్య బృందం బుధవారం స్పందన హాలులో నిర్వహించిన హెపటైటిస్ స్క్రీనింగ్ శిబిరాన్ని ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. సరైన ఆహారపు అలవాట్లు పాటిస్తూ ఆరోగ్యంపై దృష్టి పెట్టాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. సుమారు రూ.3 వేల ఖరీదైన ఫైబ్రో స్కాన్ పరీక్షను ఉచితంగా చేయడానికి ముందుకు వచ్చిన గ్లోబల్ ఆసుపత్రి నిర్వాహకులను ఆయన అభినందించారు. ఈ పరీక్షల ప్రక్రియను తొలుత కలెక్టర్కు స్కాన్ చేయడం ద్వారా వైద్యులు ప్రారంభించారు. కలెక్టరేట్లోని సుమారు వంద మంది ఉద్యోగులు కూడా ఫైబ్రో స్కాన్ చేయించుకున్నారు. ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ తమ వైద్యులు గత వారం కూడా హెపటైటిస్-బి నిర్ధారణ కోసం 450 మంది ఉద్యోగులకు రక్త పరీక్షలు చేశారని, 8 మందికి పాజిట్ అని రిపోర్టు రావడంతో మరింత విశ్లేషణ కోసం బుధవారం ఫైబ్రో స్కాన్ పరీక్షలు నిర్వహించామని. తెలిపారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.ఓ. బి. చిన ఓబులేసు, డి.ఎం.హెచ్.ఓ. రాజ్యలక్ష్మి, గ్లోబల్ ఆసుపత్రి వైద్యులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రదేశాల్లో ధూమపానం చేసే వారిపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : బహిరంగ ప్రదేశాలలో ధూమపానం చేసే వారిపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక ప్రకాశం భవనంలోని మినీ కాన్ఫరెన్స్ హాలు నందు జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. 18 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న వ్యక్తులకు పొగాకు ఉత్పత్తులను విక్రయించడం నేరమని కలెక్టరు అన్నారు. విద్యా సంస్థలకు 100 గజాల పరిధిలో ఉన్న ప్రాంతాలలో సిగరెట్ లేదా ఇతర పొగాకు ఉత్పత్తుల విక్రయిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సిగరెట్లు లేదా ఏదైనా పొగాకు ఉత్పత్తులను సీలు చేసిన పూర్తి ప్యాకెట్టుగా మాత్రమే విక్రయించాలి తప్ప విడిగా విక్రయించరాదని ఆయన స్పష్టం చేశారు. ఈ నిబంధనలను అతిక్రమించిన వారికి జరిమానా, జైలు శిక్ష కూడా వేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు కలెక్టరు దిశా నిర్దేశం చేశారు. విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా అవగాహన కార్యక్రమాలను చేపట్టాలని కలెక్టర్ చెప్పారు. స్టేట్ ఎన్.టి.సి.పి. నోడల్ అధికారి డాక్టర్ ఇ.ప్రశాంత్ మాట్లాడుతూ సి.ఓ.టి.పి.ఏ. 2003 చట్టం మరియు సంబంధిత శాఖల యొక్క విధి విధానాలను ప్రభుత్వ చట్టాలన్నింటిని వివరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్.పి. కె.నాగేశ్వరరావు, జిల్లా వైద్య శాఖ అధికారిణి డాక్టర్ ఎస్.రాజ్యలక్ష్మి, డి.ఎల్.ఏ. మరియు టి.బి. అధికారి డి.సురేష్ కుమార్, పి.ఓ.ఎన్.సి.డి. జి.భగీరథి, సైకాలజిస్ట్ డాక్టర్ కె.శ్రీనివాసులు, డి.సి.ఎం. - ఎస్. డబ్ల్యు. పి. రాజేశ్వరి, ఎస్.సి.డి. స్టాఫ్ డాక్టర్ అనీల్, రాజేష్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

రైతును నిండాముంచిన 'మాండస్'

-జిల్లాలో 65 వేల ఎకరాలు నీటిలోనే
- ప్రభుత్వ సాయానికై ఎదురుచూపు

విశాలాంధ్ర బ్యూరో - బాపట్ల : అన్నదాతలను మాండస్ తుఫాన్ ముంచేసింది. ఆరుగాలం చెమటోడ్చి సాగు చేసిన కర్షకులపై పకృతి కన్నెర్ర చేయటంతో చెమర్చిన కళ్లతో నీట మునిగిన పంటను చూసుకుంటూ దినదినం ఆవేదన చెందుతున్నారు. పంట చేతికి వచ్చింది అనుకుంటున్న తరుణంలో తుపాను ఆశలు అడియాశలు చేసింది. వరికోతలు కోసే సమయానికి కర్షకులను అతలాకుతలం చేసి అప్పుల ఊబిలోకి నెట్టింది.

కృష్ణ పశ్చిమ,డెల్టా ఎన్నెస్పీ ఆయకట్టు కింద జిల్లాలో ఖరీఫ్ 3.24 లక్షల ఎకరాల్లో వరిసాగు చేపట్టారు. మాండౌస్ తుఫాను దాటికి జిల్లా వ్యాప్తంగా 65 వేల ఎకరాల్లో పంట నష్టం వాటిల్లినట్లు వ్యవసాయాధికారుల గణాంకాలు చెపుతున్నాయి. బాపట్ల, రేపల్లే,వేమూరు నియోజకవర్గాల్లో 22 వేల ఎకరాల్లో వరి ఓదెలు నీట మునిగాయి. 40 వేల ఎకరాల్లో కోత దశలో ఉన్న వరి పైరు నేలవాలి నీట మునిగింది. వరి ఓదెలు నీటిలో మునగటం వల్ల వరి కుంకులు మొలకలు వచ్చాయి. మరోవైపు గింజలు రంగు మారటంతో కొనుగోలు చేయరని రైతులు ఆవేవన వ్యక్తం చేస్తున్నారు.

జె.పంగులూరు, కొరిశపాడు, అద్దంకి మండలాల్లో వంద ఎకరాల్లో అపరాలు, పత్తి పంటలు దెబ్బతిన్నాయి. డెల్టాలో రబీలో విత్తనాలు నాటగా అపరాలు, మొక్కజొన్న వర్షానికి దెబ్బతిన్నాయి. వందల ఎకరాల్లో కూరగాయలు, పచ్చిమిర్చి తోటలు పూత రాలిపోయింది. తుపాను కారణంగా వరి కోయకుండా ఉండటం వల్ల కంకులు రాలిపోయి దిగుబడులు తగ్గుతాయని రైతులు భయపడుతున్నారు. చీరాల పర్చూరు నియోజకవర్గాల్లో వరి ఈనే దశలో ఉన్న వరికి తాలు కంకులు ఏర్పడతాయని ఆవేదన వ్యక్తం అవుతుంది. గతేడాది భారీ వర్షాలు వల్ల లక్ష ఎకరాల్లో పంట నష్టం జరిగింది.

పంట నష్టం అంచనావేయండి: సీపీఐ

తుపాను ప్రభావానికి పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి తన్నీరు సింగరకొండ, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు జేబీ శ్రీధర్, రైతుకూలీ సంఘం నాయకులు నాగిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కర్లపాలెం మండలంలోని గణపవరం పంచాయతీ చినపులుగువారి పాలెంలో బుధవారం నీట మునిగిన వరిపైర్లను పరిశీలించారు. వరి పైరు పూర్తిగా నీటిలోనే ఉందని కంకులు నాని మొలకలు వస్తున్నాయని అన్నారు. వ్యవసాయాధికారులు కూడా కనీసం అటువైపు కన్నెత్తి కూడా చూడలేదన్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి నష్టం అంచనా వేసి రైతులకు పరిహారం అందించాలి కోరారు.

ప్రజాసాహిత్యకారుడు 'రాచమల్లు'

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం: ప్రజా సాహిత్యకారుడు, అభ్యుదయ సాహితీవేత్త రాచమల్లు రామచంద్రారెడ్డి (రారా)అని అరసం జాతీయ కార్యదర్శి పెనుగొండ లక్ష్మీనారాయణ కొనియాడారు. స్థానిక లాడ్జిసెంటర్‌లోని ఏఎల్ బీఈడీ కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన గుంటూరు విశాలాంధ్ర 22వ పుస్తక మహోత్సవాలలో భాగంగా బుధవారం అభ్యుదయ సాహితీవేత్త ముత్యాల ప్రసాద్ సాహితీ వేదికపై 'ప్రసిద్ధ అభ్యుదయ సాహితీవేత్త రాచమల్లు శత జయంతి సభ జరిగింది. ఈ సందర్భంగాలక్ష్మీనారాయణ మాట్లాడుతూ 3దశాబ్దాల పాటు శాస్త్రీయంగా ఆలోచించడం కోసం రారా రచనలు రాశారన్నారు. ఆయన కథల్లో ఆర్థికాంశం ప్రధాన ఇతివృత్తంగా ఎంతో పకడ్బందీగా కనిపిస్తాయన్నారు. రచనల్లో చారిత్రక దృక్పధం కనిపిస్తుందని, విమర్శకుడిగా రారా సాహిత్య విమర్శలో మార్క్సిస్టు ప్రమాణాలను స్థాపించారని అన్నారు. అభ్యుదయ సాహిత్యంలో కవిత్వానికి శ్రీశ్రీ వచనానికి కొడవటిగంటి విమర్శకు రారా సదా నిర్దేశకులు అని ప్రశంసించారు. రారా సంపాదకత్వంలో వెలువడిన సంవేదన పత్రిక తెలుగు విమర్శనా ప్రక్రియలో ప్రామాణికమైందని కొనియాడారు. మాస్కోలో అనువాదకునిగా ఎన్నో విలువైన గ్రంథాలను తెలుగువారికి అందించిన గొప్ప అనువాదకుడు రాచమల్లు రామచంద్రారెడ్డి అని, విద్యార్థిగానే 1941లో గిండి ఇంజనీరింగ్ కాలేజీలో గాంధీ నిరసనోద్యమానికి సంఘీభావం తెలిపిన సందర్భంలో రారా, చంద్ర పుల్లారెడ్డిలను కళాశాల నుంచి బహిష్కరించారని వివరించారు.

అన్నదాతను ప్రభుత్వమే ఆదుకోవాలి

విశాలాంధ్ర-నూజెండ్ల : మాండస్ తుపాను వల్ల నష్టపోయిన రైతులకు ప్రభుత్వమే నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉలవలపూడి రాము అన్నారు. మండలంలోని చాలా గ్రామాలలో తుఫాన్ వల్ల దెబ్బతిన్న పంటలను సీపీఐ నూజెండ్ల మండల కార్యదర్శి అప్పరాజు పవన్ కుమార్‌తో కలిసి దెబ్బతిన్న పత్తి, మిర్చి, కంది, పొగాకు, వరి పొలాలను బుధవారం పరిశీలించారు. రాము మాట్లాడుతూ ప్రతి సంవత్సరం రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటూ వ్యవసాయాన్ని కొనసాగిస్తున్నారని, గత ఏడాది మిర్చి పంటకు బొబ్బర తామర తెగులు వచ్చి మిర్చి రైతులు తీవ్రంగా నష్టపోయారని వినుకొండ నియోజకవర్గంలో ఐదుగురు రైతులు తెచ్చిన అప్పులు తీర్చలేక ఆత్మహత్య చేసుకున్నారన్నారు. నకిలీల కేటుగాళ్ల నుంచి రైతుల్ని ప్రభుత్వం ఆదుకోవాలని నష్టపోయిన మిర్చి రైతులకు ఎకరాకు రూ.70 వేలు, పత్తి రైతులకు ఎకరాకు రూ.50 వేలు పొగాకు రైతులకు ఎకరాకు రూ.50 వేలు అపరాలకు ఎకరాకు రూ.40 వేలు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. తడిసిన వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.

మండల అకడమిక్ మానిటరింగ్ టీం పాఠశాలల సందర్శన

విశాలాంధ్ర-కంభం : మండల మానిటరింగ్ టీం సభ్యులు కె వెంకట రమణయ్య, వీరనారాయణ కంభం నందు ఎంఎంపిపి (ఏ- ఏ)పాఠశాలను సందర్శించి పాఠశాలలోని అన్నీ అంశములను సందర్శించారు. విద్యార్థుల హాజరును ఉపాధ్యాయుల లేసన్ ప్లాన్స్ డైరీలను తరగతి వారి విషయాలవారి విద్యార్థుల సామర్థ్యాలను ఉపాధ్యాయుల నమూనా పాఠ్యములను పరిశీలించడమైనది. విద్యార్థుల స్థాయిని పెంపొందించుట తగిన చర్యలు బోధన విధానమును కృత్యధార విద్యార్థుల ఆధారము చేసుకొని బోధన చెయ్యవలసినదిగా సలహాలు ఇవ్వడమైనది.

ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ నరేంద్ర మృతికి ముత్తుముల సంతాపం

విశాలాంధ్ర-గిద్దలూరు : పట్టణంలోని రాచర్ల రోడ్డులో నివాసం ఉంటున్న ఫారెస్ట్ అధికారి రాగిరి సరేంద్ర బ్రెయిన్ స్ట్రోక్‌తో మరణించగా ఆయనను భౌతికకాయానికి మాజీ ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి బుధవారం పూలమాల వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని, సంతాపం తెలియ చేశారు. ఆయనతో పాటు పట్టణ టీడీపీ నాయకులు నివాళులు అర్పించారు.

ఆప్టో ఎలక్ట్రానిక్స్ శాస్త్రవేత్త డాక్టర్ చెన్నుపాటి 17న కేఎల్‌యూకు రాక

విశాలాంధ్ర-తాడేపల్లి : విదేశంలో చేసిన పరిశోధనలకు ఎంతో గుర్తింపు పొంది సూక్ష్మ ఎలక్ట్రానిక్ పరికరాలను తయారు చేసే మెషీన్‌లను, నీటి నుంచి హైడ్రోజన్ అణువులను వేరు చేసే నానో ప్రక్రియను కనిపెట్టిన తెలుగు ఆణిముత్యం ప్రముఖ శాస్త్రవేత్త, ఆస్ట్రేలియా పరిశోధనా కేంద్రానికి చెందిన ప్రముఖ పరిశోధకులు డాక్టర్ చెన్నుపాటి జగదీష్, ఆప్టో ఎలక్ట్రానిక్స్ ఉపయోగాలపై విస్తృత స్థాయిలో చర్చించడం కోసం కేఎల్‌యూలో ఈనెల 17న అంతర్జాతీయ వర్క్‌షాపులో పాల్గొంటారని భౌతికశాస్త్ర విభాగ అధిపతి డాక్టర్ కె.స్వప్న బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కృష్ణా జిల్లా వల్లూరుపాలెంకు చెందిన డాక్టర్ చెన్నుపాటి జగదీష్, ఆస్ట్రేలియాలోని జాతీయ విశ్వవిద్యాలయం క్యాన్ బెర్రాలో పరిశోధకులుగా స్థిరపడ్డారు. అత్యాధునిక మొబైల్ ఫోన్‌లలో ఉపయోగించే పోల్డబుల్ ఎల్ఈడీ లైట్లు, గ్రాములో వెయ్యో వంతు మాత్రమే బరువుండే సోలార్ సెల్‌లు, మనిషి కేవలం నీడలా కాకుండా త్రీడి బొమ్మలా కనిపించే హోలో గ్రామ్‌లు వంటి అనేక ఎలక్ట్రానిక్ పరికరాలను తన పరిశోధనల ద్వారా కనిపెట్టిన తెలుగు పరిశోధకులు డాక్టర్ జగదీష్ ఆస్ట్రేలియాలో సైతం తన పరిశోధనలకు ఎన్నో అవార్డులు రివార్డులు అందుకోవడమే కాకుండా అత్యున్నత పురుస్కారమైన కంపానియన్ ఆఫ్ ఆర్డర్‌ని పొందారు.

కార్మికులకు ప్రభుత్వం అండ: అంబటి

విశాలాంధ్ర-సత్తెనపల్లి : మెకానిక్‌లు ఎంతో కష్టజీవులని, వారు ఏర్పాటు చేసుకున్న యూనియన్‌కి ఎల్లప్పుడు అండగా ఉంటానని జలవనరుల శాఖా మంత్రి అంబటి రాంబాబు పేర్కొన్నారు. ఆటో కార్ మెకానిక్ యూనియన్ ప్రథమ వార్షికోత్సవానికి ముఖ్యఅతిధిగా బుధవారం హాజరయ్యారు. అంబటి మాట్లాడుతూ మెకానిక్‌లకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ఈ నెల 21న సీఎం జగన్ జన్మదినం సందర్భంగా మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటుచేశామని యువకులు రక్తదానంచేసి ప్రాణదాతలుగా ఉండాలన్నారు. ప్రముఖ వైద్యులు శ్రీధర్ మాట్లాడుతూ, వాహనాల కండిషన్‌కు ప్రాధాన్యతనివ్వాలన్నారు. పిడుగురాళ్ల మోటార్ వెహికల్ అధికారి రాంబాబు, మునిసిపల్ వైస్ చైర్మన్ నాగుల్ మీరన్, యువ నాయకులు అచ్యుత శివప్రసాద్, యూనియన్ అధ్యక్షులు మస్తాన్ వలి, కార్యదర్శి వి.శ్రీనివాసరావు, కోటేశ్వరరావు, గౌస్, ముస్తఫా, ఘన్ సైదా, షుకూర్ తదితరులు పాల్గొన్నారు.

డ్రైనేజీ ఏర్పాటుకు ప్రణాళికలు

విశాలాంధ్ర-సత్తెనపల్లి : గవర్నమెంట్ హాస్పటల్‌లో నూతన డ్రైనేజి వ్యవస్థ ఏర్పాటుకు తగిన ప్రణాళికలను సిద్ధంచేయాలని అభివృద్ధి కమిటికి మంత్రి అంబటి రాంబాబు సూచించారు. ఏరియా వైద్యశాల అభివృద్ధి కమిటీ సమావేశం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, హాస్పటల్లో డ్రైనేజ్ సిస్టమ్ పూర్తిగా మార్చాలని, అవసరమైన చోట కొత్త లైన్లు వేయాలని, దానికి సంబంధించి ఏపీఎంఎస్ఐడి వాళ్లతో మాట్లాడి వెంటనే ఈ సమస్యను పరిష్కరించాలని సంబంధిత అధికారులకు సూచించారు.కొత్తగా ఫ్యామిలీ మెడిసిన్ సీట్ కోసం దరఖాస్తు చేసామని దానికోసం అమౌంట్ విడుదల చేయాలని నిర్ణయించారు. ఆక్సిజన్ ప్లాంట్‌కు సంబంధించి రిపేరు, సర్వీస్‌కి అమౌంట్‌ని ఆమోదించారు. ఆపరేషన్ థియేటర్లో రిపేర్లను, కొన్ని చిన్న పరికరాలు కొనుగోలుకు ఆమోదించారు. హాస్పిటల్ అభివృద్ధి కమిటీ సభ్యులు కొత్త రామకృష్ణ మాట్లాడుతూ రూ.50 లక్షల విలువ చేసే ట్రాన్స్‌ఫార్మర్, జనరేటర్ ప్రారంభించడానికి సిద్ధంగా ఉన్నాయని తెలియజేశారు. హాస్పిటల్ సూపరింటెండెంట్ వెంకట్రావు, ఆర్ఎంవో శోభారాణి, అభివృద్ధి కమిటీ సభ్యులు డాక్టర్ గిరిజ, డాక్టర్ రాజమోహన్ రెడ్డి, సయ్యద్ కాజా, కొత్త రామకృష్ణ, ఏపీ ఎమ్మెస్ ఐడి శ్రీధర్, డిఈ భాగ్యలక్ష్మి, మెగా ఇంజనీరింగ్ ప్రతినిధులు సతీష్, నవీన్, డాక్టర్ షకీలా శ్రీధర్, డాక్టర్ హశాంతి తదితరులు పాల్గొన్నారు.

మాదిరి ప్రశ్నాపత్రాలు విద్యార్థులకు ఉపయుక్తం

విశాలాంధ్ర - నిజాంపట్నం : యుటిఎఫ్ చే రూపొందించబడిన పదవ తరగతి మాదిరి ప్రశ్నాపత్రాలు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడతాయని గుంటూరు జిల్లా డిసిఎంఎస్ చైర్మన్ యార్లగడ్డ భాగ్యలక్ష్మి మదన్ అన్నారు.యుటిఎఫ్ చే రూపొందించబడిన పదవ తరగతి మోడల్ ప్రశ్నాపత్రాలను యార్లగడ్డ మదన్ జన్మదిన సందర్భంగా బుధవారం మండలంలోని అడవులదీవి జిల్లా పరిషత్ హై స్కూల్ నందు ఆమె ఆవిష్కరించి విద్యార్థులకు అందజేశారు. ఆమె మాట్లాడుతూ యుటిఎఫ్ చే రూపొందించబడిన మాదిరి ప్రశ్నాపత్రాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు.యుటిఎఫ్ బాపట్ల జిల్లా అధ్యక్షుడు జే.వినయ్ కుమార్ మాట్లాడుతూ ఈ ఏడాది యుటిఎఫ్ రూపొందించిన ఈ పుస్తకంలో ఆరు మాదిరి ప్రశ్న పత్రాలు ఉన్నాయని విద్యార్థులు వీటిని వినియోగించుకొని ప్రిపేర్ అవ్వాలని కోరారు.